TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 84 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.19.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# బీసీ బంద్ సక్సెస్..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీసీ బంద్ సక్సెస్ అయ్యింది. అన్ని పార్టీలు దీనిలో భాగస్వామ్యం అయ్యాయి. సీపీఐ(ఎం), సీపీఐ, టీజేఎస్, ఇతర వామపక్షపార్టీలు నారాయణగూడ నుంచి ఆబిడ్స్ వరకు ప్రదర్శన నిర్వహించాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. హైదరాబాద్‌లో ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. సచివాలయం చుట్టూ ఉన్న ప్రధాన రోడ్లలో నిరసన ప్రదర్శలు చేపట్టారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్, ఆ పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహం, ఖైరతాబాద్ చౌరస్తా, లుంబినీ పార్కు, నెక్లెస్ రోడ్ తదితర ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు జరిగాయి. అధికారికంగా సెలవు దినం కాకపోయిప్పటికీ సచివాలయం సైతం బోసిపోయింది. కొద్ది మంది అధికారులు తప్ప సందర్శకులు, ప్రజలెవ్వరూ అటు వైపునకు రాలేదు.

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పక్కనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మంత్రి కొండా సురేఖ సికింద్రాబాద్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. బంద్ నేపథ్యంలో బీసీ జేఏసీ నేతలు శనివారం తెల్లవారు జామున నాలుగు గంటలకే హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ బస్‌స్టేషన్(ఎంజీబీఎస్)కు చేరుకుని బైఠాయించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'బీజేపీ తన మొండి వైఖరిని విడనాడాలి, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి' అని వారు డిమాండ్ చేశారు. పలువురు కళాకారులు ఆటపాటలతో ధూంధాం నిర్వహిం చారు. వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రదర్శనలో నేతలు బీజేపీ వైఖరిని ఎండగట్టారు. రిజర్వేషన్ల అంశంలో అసలు విలన్ ఆ పార్టీనే అని వారు విమర్శించారు. ఈ అంశాన్ని ప్రజలకు విడమరిచి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఖైరతాబాద్ చౌరస్తాలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మానవ హారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు కె. కవిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. కాగా బీసీ రిజర్వేషన్లను కేంద్రంలో అడ్డుకుంటున్న బీజేపీ నేతలు సైతం బంద్‌లో పాల్గొనటం గమనార్హం. సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ వద్ద జరిగిన ర్యాలీలో ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. అయితే ఆయన వెంట ఆపార్టీకి చెందిన ఇతర నాయకులు ఎవరూ లేకపోవడం గమనార్హం. మాల మహానాడు, ఆదివాసీ, గిరిజన, విద్యార్థి సంఘాలు కూడా బంద్‌లో పాల్గొన్నాయి.




# అమెరికాలో రోడ్డు ప్రమాదం




మంచిర్యాల :అమృత్ తెలంగాణ: అమెరికాలోని చికాగో నగరంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల పట్టణానికి చెందిన తల్లీకూతురు మృతిచెందారు. మనువడి పుట్టినరోజు వేడుకకు వెళ్లే క్రమంలో వీరు ప్రయాణిస్తున్న కారును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘటనలో రమాదేవి(52), ఆమె కూతురు తేజస్విని(32) అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. తేజస్విని పెద్ద కొడుకు విహాన్ తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణం రెడ్డి కాలనీకి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి విగేష్, రమాదేవి దంపతులకు తేజస్విని, స్రవంతి కుమార్తెలు. వీరు వివాహం అనంతరం అమెరికాలో స్థిరపడ్డారు. చిన్న కూతురు తేజస్విని గృహప్రవేశ కార్యక్రమం ఉండటంతో నెలరోజుల కిందట విగేష్, రమాదేవి అమెరికా వెళ్లారు. గృహప్రవేశం తర్వాత అక్కడే ఉన్న దంపతులు.. పెద్ద కుమార్తె స్రవంతి కుమారుడు ఇషాన్ పుట్టినరోజు వేడుకలకు శుక్రవారం చిన్న కూతురు, అల్లుడు, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో వారి కారును ట్రక్కు ఢీకొనడంతో తేజస్విని, రమాదేవి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తల్లీకూతురు మృతితో స్థానికంగా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# అలసత్వాన్ని సహించం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరికివారు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దనీ, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు.

అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా ఫైళ్లు, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు వస్తాయో.. అలాంటి వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎస్‌తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఎంజీబీఎస్ వద్ద బీసీ జేఏసీ ధూంధాం




ధూల్‌పేట :అమృత్ తెలంగాణ: రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బీసీ రిజర్వేషన్లను యధావిధిగా అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌తో బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె నుండి పట్టణం వరకు సకలం బంద్ జరిగినట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర బంద్‌లో భాగంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఎంజీబీఎస్ బస్ స్టేషన్ వద్ద వందల మంది బీసీ శ్రేణులు 12 గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఆందోళన సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు, బీసీ కళా కారుల ఉద్యమ గీతాలతో ఆటపాటలతో ధూం ధాం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా తొమ్మిదవ షెడ్యూల్లో రిజర్వేషన్లను చేర్చి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని జాజుల డిమాండ్ చేశారు.

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించాల్సిన అవసరం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి మైలేజీ వస్తుందని బీజేపీ అనుకుంటే ఆ పార్టీనే చొరవ తీసుకోవాలన్నారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు చిత్తశుద్ధితో వ్యవహ రించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వంపై ఇంకా ఒత్తిడి పెంచా ల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. తెలంగాణలోని బీజేపీ పెద్దలు బీసీ రిజర్వేషన్ల విషయంపై ఢిల్లీ పెద్దలతో చర్చించి సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సీపీఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ బీసీల్లో ఆగ్రహ జ్వాలలు రగలకముందే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు.

# పెరిగిన నిరుద్యోగ రేటు




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశంలో గ్రామీణ నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో గత నెలలో కార్మిక మార్కెట్లు ఊపందుకోలేకపోయాయి. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన నెలవారీ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) డేటా ప్రకారం సెప్టెంబరులో నిరుద్యోగ రేటు పెరిగింది. ఆగస్టులో 5.1 శాతంగా ఉన్న ఈ రేటు గత నెలలో 5.2 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో పదిహేను సంవత్సరాలకు పైబడిన వారిలో నిరుద్యోగ రేటు ఆగస్టులో 4.3 శాతం ఉండగా సెప్టెంబర్ నాటికి 4.6 శాతానికి పెరిగింది. జూన్ తర్వాత నిరుద్యోగ రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి.పట్టణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కన్పిస్తోంది. ఆగస్టులో 6.7 శాతంగా ఉన్న నిరుద్యోగం సెప్టెంబరులో 6.8 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో పురుషుల్లో నిరుద్యోగ రేటు ఐదు శాతం నుంచి 5.1 శాతానికి, మహిళల్లో 5.2 శాతం నుంచి 5.5 శాతానికి పెరిగింది. పనిచేస్తున్న లేదా పని కోసం వెతుకుతున్న వారిని సూచించే లేబర్‌ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (ఎల్ఎఫ్‌పీఆర్) కూడా 55 శాతం నుంచి 55.3 శాతానికి చేరింది. 15-29 సంవత్సరాల మధ్య వయసున్న యువతలో కూడా నిరుద్యోగం 14.6 శాతం నుంచి 15 శాతానికి పెరిగింది. ఇదే వయసున్న మహిళల్లో నిరుద్యోగం 17.8 శాతం వద్ద స్థిరంగా ఉండగా పురుషుల్లో 13.5 శాతం నుంచి 13.9 శాతానికి పెరిగింది.


# శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు హృదయపూర్వక ధన్యవాదాలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని యువతలో అవగాహన పెంచి, కుటుంబాల్లో స్థిరత్వం తీసుకురావాలనే ఉన్నత దృష్టితో వివాహ పూర్వ కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినందుకు గౌరవనీయ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్కకు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, లయన్స్ క్లబ్ 320ఎ ఆధ్వర్యంలో డా. హిప్నో కమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ లో ముఖ్యమైన సమావేశం శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ల రఘు, సెక్రటరీ డా.పి.రమేష్ కుమార్, డా.వి.జే.ఇ. క్యార్లిన్,అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు షాహినా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ నిర్ణయం సమాజానికి ఎంతో అవసరమైనదన్నారు. ఈ కేంద్రాల ద్వారా పెళ్లికి ముందే యువతకు మానసిక, భావోద్వేగ, సామాజిక అవగాహన కలగడం వల్ల అనవసర విభేదాలు తగ్గి, సుస్థిరమైన, సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం విడాకులు, వివాహ విభేదాలు పెరుగుతున్న ఈ కాలంలో, ప్రభుత్వం తీసుకున్న ఈ అడుగు మంచి మాట, మంచి మార్గం, మంచి మనసు కలయికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబోయే ఈ కేంద్రాలు ప్రేమ, పరస్పర గౌరవం, సహనం అనే విలువలను పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. సైకాలజిస్ట్‌లను ఎక్కువ సంఖ్యలో నియమించాలని కోరారు.



## జిల్లాలో పత్తి కొనుగోలు, కౌలు రైతుల నమోదును పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదు, క్రాప్ బుకింగ్, పంట నష్టం అంచనాలపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు ప్రతి మండల స్థాయిలో సమన్వయం పెంచాలని సూచించారు. కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి, రైతుల సౌకర్యం కోసం అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ఆదేశించారు. కౌలు రైతుల నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అర్హులైన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, చెల్లింపు వంటి ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మార్కెట్ యార్డ్ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలి కురిసిన వర్షాల కారణంగా పంట నష్టాలు సంభవించిన ప్రాంతాల్లో అంచనాలు నమోదు చేసి, రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఏడి మార్కెటింగ్ గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు IFMIS పోర్టల్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్ ను అదేవిధంగా మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలి



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ,ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఒక్క ఉద్యోగి IFMIS పోర్టల్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్ ను అదేవిధంగా మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలి .ఈ వివరాలను పూర్తి చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాల బిల్లును ప్రాసెస్ చేసుకోవాలి .ఒకవేళ పై వివరాలను నమోదు చేసుకోకపోతే డి డి వో లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు IFMIS పోర్టల్ లో ఓపెన్ కాదు. కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వివరాలను డీడీవోలు కచ్చితంగా నమోదు చేసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అప్డేట్ చేసుకోకపోతే వారికి అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాలు మంజూరు కావు . అదేవిధంగా పై వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాత వాటి పూర్తి వివరాలను వేతనాల బిల్లుకు డిడిఓ లు ధ్రువీకరిస్తూ బిల్లుతో పాటు జతపరచాలని జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు .

## దేశాన్ని కదిలించేలా బిసి బంద్ సంపూర్ణం......

### పెద్ద ఎత్తున బీసీ బందులో పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు .....





బీసీ బందులో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులు

నిర్మల్ జిల్లా భైంసా అక్టోబర్ 18 అమృత్ తెలంగాణ నేటి బీసీల రాష్ట్ర బంద్ ను విజయవంతం చేసిన అన్ని పార్టీ ల ప్రజా సంఘాల నాయకులకు ప్రజలకు బిసి సోదరులకు వాణిజ్య వ్యాపార విద్య సంస్థలకు ధన్యవాదములు తెలంగాణ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు బిసి సంఘం రాష్ట్ర నాయకులు సుంకేట పోశెట్టి సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. భైంసా పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందర నిరసన తెలిపి వారు మాట్లాడుతూ ధర్నాలు,బస్సులు బంద్ బిసి లు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని బిసి వాదాన్ని దేశాన్ని కదిలించేలా బంద్ ను విజయవంతం చేశారని వారు కొనియాడారు. బీసీల సత్తా ఏంటో చూపిస్తు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు విడుదల చేసిన జీవో 9పై హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ నేడు (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీ లు భైంసా లో నిరసన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ బిసిల ఆత్మగౌరవం, రాజకీయ రిజర్వేషన్స్ లలో వాటా కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు. బిసి ఉద్యమానికి ఒక స్వరూపం వచ్చే సమయం ఆసన్నమైందని, స్వార్థ ప్రయోజనాలు వద్దన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా, స్టే విధించి బీసీల హక్కులకు విఘాతం కలిగించారని మండి పడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను వాయిదా వేయడం అన్యాయం అన్నారు.

గత 75 ఏళ్లుగా బిసిల రాజ్యాధికారానికి ఆధిపత్య కులాలు, పాలక వర్గాలు అడ్డు పడటం దుర్మార్గం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బిసిలు ఐక్యమై ఒక శక్తిగా అవతరించడం ఎంతో ముఖ్యం అన్నారు. బిసి రిజర్వేషన్స్ లపై హైకోర్ట్ స్టే బీసీలకు చీకటి రోజని, ఇది బిసిల నోటికాడి బుక్క ఎత్తగొట్టడమే అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే రన్నికలకు వెళ్ళాలన్నారు. అవసరమైతే ఢిల్లీలో పోరాటాలకు సిద్ధమని అన్నారు. ఈ బిసి బంద్ కార్యక్రమం లో, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, జనసేన పార్టీ లు పాల్గొన్నాయి.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి





ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా కుబీర్ అక్టోబర్ 18 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని దొడర్నా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి విటల్ రెడ్డి. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని ఎలాగైతే నిర్మా ణ పనులు జరుగుతున్నాయో అలాగే డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మరియు గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ముథోల్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, ఎక్స్ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, సంజయ్, మాజీ సర్పంచ్ విజయ్,

బంక ఆనంద్,శంకర్,సాయినాథ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్,బలరాం, విజయ్ ఉదల్, మోతిరం, బిక్కులాల్ గణపతి, బాలు,మరియు మండల సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కాలక్షేప మండప శంకుస్థాపన......

### పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ .



మార్కండేయ దేవాలయా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ జిల్లా భైంసా అక్టోబర్18 అమృత తెలంగాణ భైంసా పట్టణంలోని అయ్యప్ప నగర్ లో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ మరియు కాలక్షేప మండప శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, . దేవాదాయ ధర్మాదాయ శాఖ సి.జి.ఎఫ్ లో రూ 32 లక్షల నిధులతో మరియు గ్రామ ప్రజల విరాళంతో ఎనిమిది లక్షలు మొత్తం 40 లక్షల నిధులతోలి శ్రీ మార్కండేయ దేవాలయ పునః నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని వేద పండితులు వేదాంతం మంత్రోచ్ఛరణల మధ్య గణపతి గౌరీ, మార్కండేయుని పూజ చేయడం జరిగింది.

## కలెక్టర్, ఎస్పీ చొరవతో బోరిగంలో సద్దుమణిగిన సమస్య

### అందరం కలిసి మెలిసి ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుంది.......

### గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు.......



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న బోరిగం గ్రామస్తులు

నిర్మల్ జిల్లా ముథోల్ అక్టోబర్ 18 అమృత్ తెలంగాణ ముథోల్ మండలం లోని బోరిగ0 గ్రామంలో గత కొన్ని నెలల క్రితం బుద్ధుడు, విగ్రహాన్ని ప్రతిష్టించడంతో మిగతా సామాజిక వర్గాలవారు బుద్ధుడీ విగ్రహాన్ని వ్యతిరేకించడంతో గ్రామంలో సమస్యలు మొదలై గత కొన్ని రోజుల నుండి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ఇరు వర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగింది అప్పటినుండి గ్రామంలో పోలీసు బలగాలతో గత కొన్ని నెలల నుండి అక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జిల్లాఎస్పీ జానకి షర్మిల, పకడ్బందీ చర్యలు చేపట్టి ఇరు వర్గాలతో శాంతి చర్చలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు అందరూ ముందుకు రావాలని కులాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవించుకోవాలని సూచించడంతో గ్రామంలోని అన్ని కులాల వారు విభేదాలను పక్కనపెట్టి అందరం కలిసి మెలిసి ఉందామని ఘర్షణ వాతావరణంతో గ్రామం మరింత వెనుకబడి పోతుందని ఒకరిపై ఒకరు కేసులు వేసుకుంటూ పోతే ఆర్థికంగా అన్ని విధాలుగా అందరం నష్టపోతామని కలిసి ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్ని కులాల వారు ఒక నిర్ణయానికి వచ్చి శనివారం రోజు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, వద్దకు వెళ్లి మేము అందరం అన్నదమ్ముల మాదిరిగా కులాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటామని మా యొక్క గ్రామ అభివృద్ధికి పాటుపడాలని విట్టల్ రెడ్డిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మురళి, కాంబ్లే విట్టల్, సాయన్న, రాములు, నవీన్, లక్ష్మణ్, పిరాజి, భోజన్న, హనుమాన్లు, గంగన్న, ముత్తన్న, సురేష్, పోతన్న, గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజ్యాంగపరంగా బీసీలకు రిజర్వేషన్ కావాలి

### హైదరాబాద్ లో బందులో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



హైదరాబాదులో ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్టీలు కల్పిస్తే తీసుకునేందుకు బీసీలు ఏ పార్టీ నేతల మోచేతి నీళ్లు తాగేవారుకాదని, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ కావాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ లో ఆయన పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్ లోని అంబర్పేట్ నియోజకవర్గ బర్కత్ పూర డివిజన్ లో నిర్వహించిన బంద్ లో బీసీ సంక్షేమ నేత ఆర్. కృష్ణయ్య , బీజేపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేసారు. స్వయంగా ఎమ్మెల్యే బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బర్కత్ పూర ఆర్టీసీ డిపో ఎదుట బైఠాయించి బస్సులు బైటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.... చట్టసభల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని ఏవిధంగానైతే కొందరు నీరుగారిచేందుకు యత్నించరో, అదేవిధంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని సైతం వ్యతిరేకించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుట్రలు ఎవ్వరు చేసినా అడుగడుగున బీసీలు అడ్డుకుంటారని పేర్కొన్నారు

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు..



బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ముథోల్ మండల కాంగ్రెస్ నాయకులు



బీసీ బందుకు సంపూర్ణ మద్దతు పలికిన ముథోల్ మండల అన్ని పార్టీల నాయకులు

నిర్మల్ జిల్లా ముథోల్ అక్టోబర్ 18 అమృత్ తెలంగాణ ముథోల్ మండలం కేంద్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లకు ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఏమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్, ఆదేశానుసారంగాలి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బంద్ కి ముథోల్ నియోజకవర్గం సంపూర్ణగా మద్దతు ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అష్ట శ్రీనివాస్, రోళ రామెష్, మరియు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్స్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి:తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 18 జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ సాధన ఉద్యమంలోసకల జనుల సమ్మెను తలపించేలా42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు కూడా పాల్గొన్నాయి.స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధముగా ఇచ్చిన బంద్ పిలుపు విజయవంతం కావడం రిజర్వేషన్ల అమలు ప్రాధాన్యతను తెలుపుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన

42 శాతం రిజర్వేషన్ కు అనుగుణంగా చట్ట బద్ధత కల్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది.

బీసిలకు హక్కులు కల్పించేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని, శాసన మండలి, శాసన సభలో ఏకగ్రీవంగా అన్ని పార్టీలు తీర్మానం చేశాయి.42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో చేర్చితే చట్టబద్ధత వస్తుంది.స్థానిక సంస్థల్లో 50 శాతం మించరాదు అని గత ప్రభుత్వం చట్టం రూపొందించిన చట్టం తొలగించడానికి సవరణ చేపట్టి,

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవలసిన అన్నీ చర్యలు చేపట్టింది. శాసన మండలి, శాసన సభ తీర్మానం చేసి, గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ ఉంది.

రాజకీయాలకు అతీతంగా ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకొని బీసీ ఐక్య వేదిక ద్వారా బంద్ కు రాజకీయా పార్టీల మద్దతు కోరడంతో అన్ని మద్దతు ఇస్తున్నాయి.బంద్ విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షముగా పాల్గొన్నారు.బంద్ కు అన్ని వర్గాల వ్యాపారులు సహకరించారు. 42శాతంరిజర్వేషన్ అమలుకు సంఘీభావం తెలిపి ఆమోదం తెలిపారు.తెలంగాణ సమాజం కుల మతాలకు అతీతంగా బంద్ కు మద్దతు తెలిపింది.రిజర్వేషన్ అమలురాజకీయ పార్టీ లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బాధ్యత ఉంది.

బలహీన వర్గాలు సామాజికంగా, ఉపాధి, రాజకీయంగా వెనకబడిన్నారని, డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించారు



అన్ని రాజకీయాల పార్టీలు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆమోదం తెలిపాయి.సామాజిక వెనకబడిన వారి హక్కుల కల్పన కు కట్టుబడి ఉన్నామని అన్నారు.42 శాతం రిజర్వేషన్ కల్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్ని రాజకీయ పార్టీలు బంద్ కు అనుకూలంగా స్పందించి బంద్ లో పాల్గొనడం రిజర్వేషన్ అమలుకు ఆమోదం తెలిపాయి.కేంద్ర ప్రభుత్వం రాజకీయ కోణం లో చూడవద్దు. రిజర్వేషన్ అమలుకు చొరవ తీసుకొని 9వ షెడ్యూల్ లో చేర్చాలి.

జస్టిస్ ఈశ్వరయ్య,చిరంజీవి, జస్టిస్ చంద్ర కుమార్ సలహాలు తిసుకొని, రిజర్వేషన్ అమలుకు చర్యలు చేపట్టాలి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం కట్టుబడి అన్ని చర్యలు చేపటింది అన్నారు.

# బాధితలికుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుబీర్ అక్టోబర్ 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని దొడర్నా, గ్రామానికి చెందిన మోతీరామ్ తండ్రి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో. విషయం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జీ. విట్టల్ రెడ్డి, బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.లి ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, సంజయ్, మాజీ సర్పంచ్ విజయ్, బంక ఆనంద్,శంకర్,సాయినాథ్, ఎంసీ డైరెక్టర్ అరుణ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్,బలరాం, విజయ్ ఉదల్, మోతిరం, బిక్కులాల్ గణపతి, బాలు,మరియు మండల సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

# బాధిత కుటుంబాలను పరామర్శించిన సమత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమత సుదర్శన్........

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామ వాస్తవ్యుడు అయిన అమృత్ తెలంగాణ దినపత్రిక వైస్ చైర్మన్, నిర్మల్ నిజాంబాద్ జిల్లలా ఇన్చార్జ్ డాక్టర్ కేవెల్. రాములు, యొక్క సోదరుడు కడుగోల లక్ష్మణ్,(48) గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ యశోదలో వైద్యం పొందుతూ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్, బుధవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అలాగే నర్సాపూర్ జి మండల కేంద్రానికి చెందిన సంజీవరెడ్డి, మాతృమూర్తి, కట్నం రాజు భాయి, అనారోగ్యంతో ఇంటి వల్ల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సమత సుదర్శన్, వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది బాధిత కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఆయన వెంట సీఈఓ అనిల్ కుమార్, సభ్యులు బర్కుంట ముత్యం,సాయి, షేక్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.



అమృత్ తెలంగాణ దినపత్రిక వైస్ చైర్మన్ నిర్మల్ నిజాంబాద్ జిల్లాల ఇన్చార్జ్ కుటుంబాన్ని పరామర్శించిన సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్,

# పురపాలక సంఘం మెప్మ ఆధ్వర్యం లో న్యాయవిజ్ఞాన సదస్సు,

## పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 18: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా పురపాలక సంఘం మెట్పల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సు లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జ్ డి నాగేశ్వర్ రావు జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్ అరుణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ తొ కలిసి మెప్మా విభాగంలోని ఆవరణలో పూల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి,ఆర్పో మీర్జా అహ్మదుల్లా బేగ్,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, టీఎంసీ సోమిడి శివ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కే మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పసునూరి శ్రీనివాస్, అడ్వకేట్స్ అధికారులు పాల్గొన్నారు.

# డీపీఆర్వో నియామకం పట్ల టియుడబ్ల్యూజే హర్షం.

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ అక్టోబర్ 18: గత కొంతకాలంగా జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండగా శనివారం జెడ్పి డిప్యూటీ సీఈవో పల్లికొండ నరేష్ ను నూతన డిపిఆర్ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 రోజుల క్రితం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఐజేయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, సంపూర్ణ చారి, ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ, సీనియర్ రిపోర్టర్ మదన్మోహన్, రాజు తదితరుల తో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో కలిసి డిపిఆర్ఓ ను నియమించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పౌర సంబంధాల అధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పత్రికల ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని, అదేవిధంగా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు, ఇతర అధికారుల సమాచారం కూడా పాత్రికేయులకు సరైన సమయంలో

చేరడం లేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. స్పందించిన మంత్రి అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో కొత్త డి పి ఆర్ ఓ నియామకాన్ని చేపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఈ నియామకం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆదిలాబాద్ బీసీ సంఘాల బంద్ మేరకు కాంగ్రెస్ పార్టీ మద్దతు



బైక్ ర్యాలీలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ మద్దతును తెలియజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత గార్ల ఆధ్వర్యంలో గారు బంద్ కు మద్దతు తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో ధర్నాచేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డీ గారు అగ్రకులానికి చెందినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముందుకు వెళుతున్నారని అన్నారు. బిసి బిల్లు రిజర్వేషన్ ఆమోదం చెందితే ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వ ఖాతాలో పడుతుందో అని, బీసీల జీవితాలను మార్చడానికి కాంగ్రెస్ చిత్తశుద్ధితో తీసుకుంటున్న నిర్ణయాలకు అడుగడుగునా బీజేపీ, బీఆర్ఎస్ లు అడ్డుపడుతున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ముందు ముందు మరిన్ని ఆందోళనలు చేపట్టి బిల్లు ఆమోదం సాధించి తీరుతామని అన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ బీసీ సంఘాల నాయకులు , బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల దత్తు, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, బండారి సతీష్ , కాంగ్రెస్ మండల నాయకులు,

మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్ మాజీ ఎంపీపి ఆట్ల గోవర్ధన్ రెడ్డి, బీసీ నాయకులు సురేష్ కుమార్, రేండ్ల రాజన్న, గౌతమ్, టౌన్ విస్ ప్రెసిడెంట్ అలీం, శము,రహీమ్, బషీర్, ఫహీం,రాజ్ మొహమోద్,రహీమ్ ఖాన్,రావుల ప్రవీణ్, అఫ్సర్, అజీమ్, అఫ్సర్ ఖాన్, అలీమ్,రాజేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బి సి బిల్లు పై మెమెంతో మకాంత. కొమిరెడ్డి విజయ్ అజాద్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 18: గత 70 సంవత్సరాలుగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాలలో వెనుకబడిన బహుజన బీసీ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కొన్ని శక్తులు నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని, దీనిని ఎదుర్కోవడానికి బహుజన బీసీ సామాజిక వర్గాలు ఏకం కావాలని టి పి సి సి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ పిలుపునిచ్చారు.శనివారం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వగా, అందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో, స్థానిక బీసీ నాయకులతో కలిసి మెట్పల్లిలో శనివారం విజయ్ ఆజాద్ బంద్ లో పాల్గొన్నారు. ఇదివరకే బీసీ బిల్లు పై హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన ఆజాద్ తరపున. సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్,తమ వాదనలు వినిపిస్తున్న విషయం విధితమే. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ,పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, యామరాజయ్య, జెట్టి లక్ష్మణ్, న్యాయా వాది సురభి అశోక్, ఎండి రైసోద్దీన్, జాజాల రాజగోపాల్,,కాజా అజీమ్, పొన్నాల యల్లేష్,రాజా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




# ఇబ్రహీంపట్నంలో బీసీ బంద్ విజయవంతం





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 18 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేసేలా బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఇబ్రహీంపట్నం మండలంలో బీసీ బందు విజయవంతం అయ్యింది ఇట్టి బందులో పాల్గొన్న ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పోనకంటి వెంకట్ఇబ్రహీంపట్నం మాజీఎంపీటీసీ తిమ్మని రాములు ఇబ్రహీంపట్నం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుదుదిగం గంగాధర్ కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ క్యాతం తిరుపతిరెడ్డి ముక్కెర వేణు గోపాల్ యాదవ్ కాశిరెడ్డి భాస్కర్ దేశెట్టీ జీవన్ కనక జగన్ శంకర్ రెడ్డి దొంతల శివకుమార్ వాల్గోట్ నరేష్ రామానుజం తదితరులు బందులో పాల్గొన్నారు

# జందాపూర్ గ్రామంలో జడ కొప్పు కోలాటం ఆనందంగా ఉన్నది సామాజిక వేత్త ముడుపు మౌనిష్ రెడ్డి






జడ కప్పు ఆడుతున్న ముడుపు మౌనిష్ రెడ్డి సామాజిక కార్యకర్త



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ మండలం జందాపూర్ గ్రామంలో తడక జడ ఆడడం చాలా ఆనందంగా ఉన్నది ఈ కోలాటం ఉండడం వల్ల ఐక్యతగా ఉంటుందని గ్రామాల్లో ఉన్నటువంటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటారు ఈ ఆటలు అదిలాబాద్ నియోజకవర్గంలో చాలా అవసరం అని ముడుపు మౌనిష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా సభ అధ్యక్షులుగా మాజీ తాజా సర్పంచ్ పసుల గంగాధర్ మరియు కళాకారులు భాస్కర్ రెడ్డి ముఖ్య భూమిక పోషించారు గ్రామాల్లో ఉన్నటువంటి కళాకారులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మెట్ పల్లి పట్టణ కేంద్రం లో బీసీ బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 18: కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణ కేంద్రంలో బీసీ బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతూ అనంతరం బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ మా ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు బీసీ లకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని చిత్త శుద్ధితో రాష్ట్ర కేబినెట్ లో కూడా బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోదించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,కల్లెడ గంగాధర్, సింగరపు అశోక్,బైండ్ల శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా మనందరి బాధ్యత : మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: రోడ్డు భద్రతా మనందరి బాధ్యతగా గుర్తించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలని మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి తెలిపారు. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ నేపథ్యంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి శనివారం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. తన పోలీసు సిబ్బందితో రాష్ట్ర బంద్ ప్రభావాన్ని ఆరా తీశారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఉద్యోగులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో చెక్ చాట్ నిర్వహించారు. మహిళా ఉద్యోగుల సాధక బాధకాలను ఆరా తీశారు. ఇది నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బస్సుల్లో కొంత ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె దృష్టికి తెచ్చారు. పీక్ ప్యాకెట్ దొంగతనాలు చోటు చేసుకుంటున్నయని ఉద్యోగులు తెలిపారు. విధి నిర్వహణలో తమకు ఎదురయ్యే పరు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులను ఉద్దేశించి డీసీపీ సునీతా రెడ్డి మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగుల రక్షణ కోసం పోలీసు సి టీం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు ఎలాంటి సమస్యలున్నా సీటీం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇదే తరుణంలో ఆర్టీసీ డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ బస్సులు నడపాలన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని సూచించారు. ఇతర వాహనాలకు



ఇబ్బందులు కలిగించకుండా బస్సులు నడపాలన్నారు. ప్రయాణికులతో స్నేహ పూర్వకంగా మెలగలన్నారు. బస్సుల్లో చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండేలా ప్రయాణికులను అప్రమత్తం చేయాలని వివరించారు. మహిళాలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు.

బీసీ కోట కోసం రాష్ట్ర బంద్ కు బీసీ జేఏసీ పిలుపునివ్వడంతో విద్య సంస్థలు, వ్యాపార సమూహాలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించాయి. కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీఆర్ఎస్, బీసీ సంఘాలు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి వ్యాపార సముదాయాలను మూయించారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ సిబ్బంది స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఇబ్రహీంపట్నం చౌరస్తా, ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద బంద్‌ను మహేశ్వరండీసీపి సునీతారెడ్డి, డీసీపి వీమేన్‌సేఫ్టీ వింగ్ షీ టీమ్ డీసీపి ఉష పరిశీలించారు. డీసీపీ వెంట ఇబ్రహీంపట్నం ఎసీపీ కేపీవీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో బంద్ సక్సెస్

ఇబ్రహీంపట్నం : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ ఇబ్రహీంపట్నంలో సక్సెస్ అయ్యింది. వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి. ఆర్టీసీ రథచక్రాలు రోడ్డెక్కలేదు. ఆర్టీసీ కార్మికుల స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. బంధు సందర్భంగా సీపీఐఎం ఇబ్రహీంపట్నంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద రస్తారోకో, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి యాదయ్య పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి నోట బీసీ నినాదం హోరెత్తింది. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్టీసీ డిపో వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వైఖరిని ఎండగట్టారు




# దండారి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ మండలంలోని యాపాల్ గూడ మరియు రోల్ మామడ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొనీ, ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ కి గ్రామస్తులు సంప్రదాయ బద్దంగా ఘనంగా స్వాగతం పలికారు అనంతరం వివిధ గ్రామాలకు చెందిన దండారి బృందాలతో గుస్సాడి నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, దేవరి, మహాజన్ మరియు గ్రామస్తులు మహిళలు, గుస్సాడిలు మరియు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ ఆత్మ డైరెక్టర్ మునీర్ అహ్మద్,



సాబ్లే అందు సింగ్, నాయకులు మురళి గౌడ్, యండి సద్దాం, జితేందర్ సోలంకి, మండల యువజన అధ్యక్షుడు సోసయ్య హీరా సింగ్,సోలంకి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందుకు మద్దతుగా కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బీసీ లకు 42% రిజర్వేషన్ల అమలు కోరుతూ బీసీ జె ఏ సి రాష్ట్ర బందుకు పిలుపునిచ్చిన నేపథ్యం లో కాంగ్రెస్ పార్టీ బందుకు సంపూర్ణ మద్దతుగా ప్రకటించింది.. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గారి నేతృత్వం లో బందుకు




మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం లోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొన్న ఈ బైక్ ర్యాలీ కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణం లోని పలు ప్రధాన కూడళ్ళ గుండా కొనసాగింది..ఈ కార్యక్రమం నియోజకవర్గం లోని కాంగ్రెస్ శ్రేణులు, మహిళా విభాగం, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# విజయవంతం అయిన బీసీ బంద్

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అశ్వారావుపేట పట్టణంలో చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బందు కొనసాగ గా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బందు కు సంఘీభావం తెలియజేశారు. పట్టణంలోని మూడు రహదారులు కలిసే ప్రధాన కూడలి నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో ఆమోదం తెలిపి బిల్లును గవర్నర్ కు పంపామని కేంద్రం పెద్దలు స్పందించి రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు. ఈ బంద్ కార్యక్రమంలో బీఆర్ఎస్,కాంగ్రెస్,టీడీపీ, జన సేన,బీజేపీ,సీపీఐ, న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్ పాల్గొన్నాయి.


# ఫ్లాప్ అవుతున్నా.. ఈ పాప స్టెప్పులకు కోట్లే!



2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. ఒకప్పటి మిస్ యూనివర్స్, బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశీ రౌతేలా చేసిన సినిమాలు తక్కువే అయిన పాపులారిటీ మాత్రం చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా కమర్షియల్ యాడ్స్, ఫోటోషూట్ లతో ఊర్వశీ దేశ వ్యాప్తంగా విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. అందుకే ఆమె కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే చేస్తోన్న హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో కూడా ఊర్వశీ హాట్ ఫేవరేట్ గా మారిపోయింది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీ సాంగ్ లో ఈ బ్యూటీ డాన్స్ చేసింది. ఆ సాంగ్ కోసం కోటికి పైగానే రెమ్యునరేషన్ ని ఊర్వశీ అందుకుందంట. తరువాత ఏజెంట్, పవన్ కళ్యాణ్ బ్రో, రామ్ పోతినేని స్కంద సినిమాలలో ఈ భామ ఐటెం సాంగ్స్ చేసింది. 2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. కోటి నుంచి రెండు కోట్ల మధ్యనే సినిమాకి ఆమె డిమాండ్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. అయిన కూడా టాలీవుడ్ దర్శక, నిర్మాతలు కచ్చితంగా తమ చిత్రాలలో ఐటెం సాంగ్స్ కి ఊర్వశీ అయితేనే బెటర్ అని అనుకుంటున్నారు. రెమ్యునరేషన్ ఎంతైనా చెల్లించి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ కారణంగా ఈ బ్యూటీకి పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి. హీరోయిన్స్ ఈ మధ్యకాలంలో ఐటెం సాంగ్స్ కి సిద్ధమైపోయారు.

# లక్షల్లో ఎగవేసారని శృంగార నటి లబోదిబో


హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. గాడ్ ఫాదర్ లేని చోట నటిగా ఎదగాలంటే చాలా వేధింపులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో తనకు అలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని ఈ నటి గతంలో వెల్లడించింది. కానీ తప్పదు.. కాలగమనంలో చాలా రాజీపడాల్సి వచ్చిందని అంగీకరించింది. ప్రతిభతో కొన్నేళ్ల పాటు నటనలో కొనసాగి చివరికి శృంగార సినిమాల్లోను నటించాల్సిన వచ్చింది. నిజానికి అందం, ప్రతిభ కంటే ఇండస్ట్రీలో తన స్థాయిని, స్థానాన్ని నిర్దేశించే ఇంకా ఎన్నో విషయాలు ఉంటాయని ఈ నటి లైఫ్ నిరూపించింది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం ప్రస్తుతం సోషల్ మీడియాల్లో తన గోడు వెల్లబోసుకుంటున్న ఈ బ్యూటీ పేరు షెర్లిన్ చోప్రా. అందరికీ సుపరిచితమైన నటి. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ తనదైన అందం, నట ప్రతిభతో కట్టి పడేసిన



షెర్లిన్ ఆ తర్వాత కెరీర్ స్ట్రగుల్ నుంచి బయటపడేందుకు చాలా సాహసాలు చేసింది. ముఖ్యంగా హిందీ సినీపరిశ్రమలో రాణించాలనే తన కలను నెరవేర్చుకోలేకపోయింది. ఇటీవల ఈ బ్యూటీ శృంగార చిత్రాలకు పరిమితమైంది. అయితే షెర్లిన్ తనకు జరిగిన ఒకానొక మోసం గురించి బహిరంగంగా వెల్లడించింది. తనతో మూడు శృంగార చిత్రాలు తీసి చెల్లించాల్సిన 48లక్షల పారితోషికాన్ని చిత్రనిర్మాత ఎగవేసాడని షెర్లిన్ ఆరోపించింది. అమ్మాయిలతో డర్టీ పని చేయమని బలవంతం చేసి, చివరికి డబ్బు ఎగవేసారని, నైతికత టాటాల్ని చూసి నేర్చుకోవాలని షెర్లిన్ వ్యాఖ్యానించింది. డబ్బు అడిగినందుకు బెదిరించారని కూడా వాపోయింది. టాటాలు నిజాయితీగా వ్యాపారం చేస్తారు. కానీ ఇక్కడ నిర్మాతలు కళాకారులను బెదిరిస్తారని అంది. పూర్తిగా తన బకాయి వసూలు చేసే వరకూ సదరు నిర్మాతను వదిలిపెట్టేది లేదని కూడా షెర్లిన్ వార్నింగ్ ఇచ్చింది. చెల్లించకుండా ఎగ్గొట్టిన పెండింగ్ పేమెంట్ 48 లక్షలు ఎలా అయినా వసూలు చేస్తానని షెర్లిన్ శపథం చేసింది. తనకు దుర్గామాత ఆశీస్సులు ఉన్నాయని కూడా ఈ సందర్భంగా తెలిపింది.

# జలకాలాటలో ప్రియాంక చోప్రా

ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్‌కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడు కునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. సీరియ ల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం తాజాగా హైదరాబాద్‌లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జల కన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్



ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్లుగా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



# అన్వేషిజైన్ హాట్ ఇన్ బ్లాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com